RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 238 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ మంగళవారం, ఆగష్టు 19, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :238 Rangareddy Editor: Ganji Venkatesh Tuesday, August 19, 2025 Pages:8 Price: 3/-

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్18(పద్మక్రాంతి):

మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశా-ాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.





## ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

- గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

న్యూఢిల్లీ,ఆగస్ట్18(పద్మక్రాంతి):

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి

3 లో

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం



- దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఆగస్ట్ 18(పద్మక్రాంతి):

సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు.బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు.

మిగతా 3 లో







## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

హైదరాబాద్,ఆగస్ట్18(పద్మక్రాంతి):

బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని

మిగతా 3 లో



## బీహార్ వ్యవహారంపై సమాధానం లేని సిఇసి

- దాటవేత, ఎదురుదాడి సమాధానాలు సరికాదు
- బిజెపికి బీ టీమ్‌గా ఎన్నికల సంఘం మారింది
- విపక్షాల ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్18(పద్మక్రాంతి):

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీ ఆరోపణలపై ఎన్నికల సంఘం సరైన సమాధానాలు ఇవ్వలేకపోయిందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అభిశంసనపై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించాయి. ఈ మేరకు విపక్ష నేతలు మీడియాతో మాట్లాడారు. అంతకుముందు వీరు ఈ అంశంపై చర్చించారు. అయితే ఈసీ తన బాధ్యతల నుంచి తప్పించుకుంటోందని ఆరోపించాయి.

3 లో



## ఇదో చెత్త సర్కార్

- ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,ఆగస్ట్18(పద్మక్రాంతి):

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్

3 లో



## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి

3 లో

## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు

- నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం ..గేట్లు ఎత్తివేత
- మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు
- ములుగు ఏజెన్సీలో భారీ వర్షాలు..నిండిన లక్నవరం చెరువు
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక
- వనదుర్గామాత ఆలయం చుట్టూ మంజీరా ప్రవాహం

హైదరాబాద్,ఆగస్ట్18(పద్మక్రాంతి):





భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు. వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు

3 లో




## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఆగస్ట్ 18(పద్మక్రాంతి):

2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్ కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య

మిగతా 3 లో

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత



3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా దమ్మీ పాత్రను పోషించేలా తయా-రయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్క-రణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విష-యాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను

ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతావే-మోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయ-మున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్దం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# సిఇసిపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

## కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్18(పద్మక్రాంతి): ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు.

ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు.

రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-



పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం



- కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్18(పద్మక్రాంతి): దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటు-లో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు- వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు.

ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# పునరావాస కాలనీలో సమస్యల తిష్ట



- పట్టింపు లేని కూటమి ప్రభుత్వం
- సమస్యల పరిష్కారం పట్టని నేతలు

ఏలూరు,ఆగస్ట్18(పద్మక్రాంతి): పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన గిరిజనలు రోడ్డున పడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు, గత సిఎం జగన్‌లు వారిని కనీసం పట్టించు కోలేదు. పునరావస సమస్యలు పరిష్కరించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం కూడా వారిగురించి ఆలోచించడం లేదు. దీంతో వారు నానాయాతన పడుతున్నారు. ఇప్టపికీ పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు లేవు. తాగునీటి ట్యాంక్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో కిలోమీటరు దూరం నుంచి తాగునీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల నిర్మాణం మధ్యలోనే వదిలేయడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఇల్లు నిర్మించి మూడేళ్ళు కాకముందే స్లాబుల నుంచి వర్షపు నీరు లీకవుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల ఓ యువకుడు జ్వరంతో చనిపోయాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.రేషన్ కార్డు పాత గ్రామంలోనే ఉంది. 90 కిలోమీటర్లు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటో ఖర్చులు మనిషికి రూ.300 అవుతున్నాయి. ఆధార్, ఓటర్ కార్డులు మా పాత గ్రామంలోనే ఉన్నాయి. శ్రీరామగిరి నుంచి ఇక్కడికి అర్ధాంతరంగా తరలించారు రోడ్లు లేవు. వీధిలైట్లు- వెలగడం లేదు. గర్భిణిని ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు తక్కువ ఎత్తులో నిర్మించారు. డోర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు-చేసుకున్నాం. దొంగలభయం అధికంగా ఉంది. పునరావాస కాలనీకి ఆవాసం వచ్చినప్పటి నుంచి ఉపాధి లేదు. గతంలో సొంత గ్రామంలో కూలి పనికి వెళ్లే వాడిని. ఇప్పుడు ఈ గ్రామంలో ఆ అవకాశం లేక ఉపాధి కోసం భద్రాచలం వెళ్లాల్సి వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూలు లేవు. పిహెచ్‌సి లేదు. వర్షం వస్తే రోడ్లు సరిగా లేక ఎక్కడికీ వెళ్లే పరిస్థితి లేదు. పింఛను కోసం విఆర్.పురం మండలంలోని గొందూరుకు వెళ్లాల్సి వస్తోందని, రాకపోకలకు సుమారు రూ.500 ఖర్చవుతోంది. ఈ ప్రాంతంలోనే పింఛను ఇప్పించాలని కోరారు. మా ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదు. వాటర్ ట్యాంక్ కనెక్షన్ లేదు. కనీస సౌకర్యాలు లేకపోయినా తప్పనిసరై కాలనీలో బతుకీడుస్తున్నారు. నరసింగపేట కాలనీలో ఎవరిని పలకరించినా ఇవే దయనీయ పరిస్థితులు కనిపించాయి. ఈ కాలనీలో విఆర్ పురం మండలం ముంపు ప్రాంతాలైన కొల్లూరు, గొందూరు, శ్రీరామగిరి, కొటారి గుమ్ములకు చెందిన 289 కుటుంబాలకు ప్రభుత్వం ఇక్కడ పునరావాసం కల్పించింది. తాజాగా ఈ సమస్యలను ఆ కాలనీలో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిట్టాస్‌లతో కూడిన బృందం ఆదివారం పర్యటించిన సందర్భంగా కాలనీలోని సమస్యలను పలువురు విన్నవించారు. 'అని అదే కాలనీకి చెందిన కోండ్ల శ్రీదేవి ఏకరువు పెట్టారు. వారిని తమ వెంట తీసుకెళ్లి గృహాల దుస్థితిని చూపించారు.

# వర్షాలతో భారీగా నష్టపోయిన రైతులు

- రెండుసార్లు నాటుకున్నా తప్పని కష్టాలు
- ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు





గుంటూరు,ఆగస్ట్18(పద్మక్రాంతి): రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం వాటిల్లగా ఇందులో గుంటూరు జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి ఎన్యూమరేషన్ పక్రియ చేపట్టలేదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏటా పొలాలు ముంపునకు గురికావడం, రైతులు తీవ్ర నష్టాలపాలవడం పరిపాటిగా మారింది.ఈ నేపథ్యంలో రైతులు పంటను కోల్పోయి ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఈ ఏడాది అన్నదాతలకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. వరిసాగు చేసిన రైతులు ఇప్పటి వరకు రెండుసార్లు వెదపద్ధతిలో విత్తనాలు చల్లగా ఒకసారి వర్షాభావం నష్టం వల్ల , రెండో విడత అతి భారీ వర్షాల కారణంగా పెట్టుబడులు దెబ్బతీశాయి. పంట ఎదుగుదల దశలో వైపరిరీత్యాల వల్ల ఎకరాకు ఒక్కో రైతు రూ.20 వేల వరకు నష్టపోయారు. ఈ నెల 12, 13 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షం వల్ల జిల్లాలోని దాదాపు లక్ష ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు నష్టపోయిన రైతులు మూడోసారి వెదపద్ధతిలో సాగుకు అవకాశాలు లేవని, ఇప్పుడు నాట్లు వేయాలన్నా నారు అందుబాటులో లేదని వాపోతున్నారు. నారుమడులు పోసి నారు తయారు కావాలన్న కనీసం 30 రోజులు సమయం పడుతుందని ఈ లోగా అదునుదాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో తొలి పంటగా వరి సాగు, రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల పంటను ప్రాథమిక దశలోనే కోల్పోయారు. ప్రధానంగా తెనాలి డివిజన్‌లోని కొల్లిపర, దుగ్గిరాల, పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, చేబ్రోలు, పొన్నూరు తదితర మండలాల్లో కురిసిన అధిక వర్షాలకు పైరు నీట మునిగి ఎందుకూ పనికిరాకుండాపోయింది. వరితో పాటు-కూరగాయలు, ఆకుకూరల తోటలు దెబ్బతిన్నాయి. పసుపు, కంద పంటలు నీట మునిగాయి. గుంటూరు ఛానల్‌కు గండ్లు పడడం, కొండవీటి వాగు ముంపు వల్ల అధిక నష్టం జరిగింది. కాల్వ కట్టల పటిష్టతపై అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే అధిక నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. మూడ్రోజులపాటు- పొలాల్లో రెండు అడుగుల మేరకు నీరు నిల్వ ఉండడం వల్ల పైర్లన్నీ దెబ్బతిన్నాయి. అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. ఎకరాకు రూ.20 వేల వరకు ఒక్కో రైతుకు నష్టం వాటిల్లింది. కాల్వల మరమ్మతులు సక్రమంగా జరగపోవడం, పొలాల్లో నీరు బయటకు పోయే అవకాశాలు లేకపోవడం వల్ల పైర్లు నీట మునిగి పూర్తిగా నష్టం జరిగింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం




మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్ 18(పద్మక్రాంతి): రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస-్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశా-రు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్ 18(పద్మక్రాంతి): రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు

అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉ ంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయ-ంలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ పక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూస-ుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు

మొదటి పేజీ తరువాయి

వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, ఆఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత-్తుతున్నాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది.

అన్నదాతల ఆశలకు జీవం పోస్తూ.. లక్నవరం జలాశయం మత్తడి పోస్తుంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయం పూర్తిస్థాయిలో అయిదు అంగుళాల మేర మత్తడి పోస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి మించి వరద ప్రవాహం ఎగువ ప్రాంతం నుంచి వస్తుండడంతో జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మొన్నటి వరకు చుట్టు-పక్కల ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా.. గోవిందరావుపేట మండలంలో ఆశించిన మేర వర్షపాతం నమోదు కాలేదు. సాగు నీటి అవసరాలు తీరుస్తున్న లక్నవరం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టాన్ని దాటింది. దీంతో దీని కింద ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. కాకతీయుల కాలంలో రైతుల సాగు నీటి అవసరాలకు కోసం నిర్మించిన ఈ జలాశయం ఊహించని రీతిలో ఇప్పుడు పర్యాటకులకు స్వ-ర్గధామంలా విలసిల్లుతోంది. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో సందర్శకులను మరో లోకంలో విహరింపజేస్తూ.. సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లిలో కట్టు కాల్వ తెగిపోయింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వట్టూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, హల్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద జాతీయ రహదారిపై నీరు చేరడంతో పోలీసులు వాహనాలు దారి మళ్లించారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్లలకు వెళ్లే రహదారిపై ఉధృతంగా వరద ప్రవహిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం నీరు చేరడంతో సిబ్బంది, స్థానికుల సహాయంతో బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపా-యల వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న మంజీరా ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు, వరద కారణంగా ఎగువ ఉన్న సింగూర్ జలాశయంలో నీటిమట్టం పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు చేరడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఏడుపాయల ఆలయం వద్ద నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి రమణీయత కలిగిన పాండవలంక జలపాతం పర్యటకులను కనువిందు చేస్తోంది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ శివారులోని రామగిరి ఖిల్లా గుట్టలను ఆనుకొని పాండవలంక జలపాతం ఉంది. పాండవులు వనవాసం చేసిన సమయంలో ఇక్కడ కొన్ని రోజులు నివాసం ఉన్నట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. పాండవులు జలకాలాడేందుకు ఈ జలపాతాన్ని ఏర్పాటు-చేసుకున్నట్లు- చరిత్ర చెబుతోంది. ఇలాంటి ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పాండవలంక జలపాతాన్ని సందర్శించేందుకు పర్యటకులు భారీగా వస్తున్నారు. కొండల్లోంచి జాలు వార-ుతున్న జలపాతం వద్ద చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సందడి చేస్తున్నారు. భారీ వర్షాలతో నల్లగొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా పరవళ్లు తొక్కుతూ కనువిందు చేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దుందుభి వాగు ద్వారా నల్గొండ జిల్లా డిండి జలాశయానికి వరద కొనసాగుతోంది. అదంతా స్పిల్‌వే, మత్తడి, ఎడమ కాల్వ ప్రధాన తూముల ద్వారా దిగువకు దూకుతోంది. సమీపంలోని వంతెనపై ప్రయాణించే వారంతా కాసేపు ఆగి.. జలసౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూడు చింతలపల్లి ఉద్దెమర్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ అటు-వైపు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు-చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ప్రవహిస్తోంది. అలియాబాద్ మున్సిపాలిటీ-పరిధిలోని రామాలయం వద్ద రహదారిపై నుంచి వాగు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.

# బీహార్ వ్యవహారంపై సమాధానం లేని సిఇసి

మొదటి పేజీ తరువాయి

ఓట్ల చోరీ ఆరోపణలపై ఆదివారం నాటి ఈసీ సమావేశంపై ప్రతిపక్ష నేతలు మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో పెద్దసంఖ్యలో ఓటర్లను చేర్చడం, మహదేవపురలో ఓటర్ల జాబితాలో లోపాలు, పోలింగ్ పక్రియ వీడియో డేటా తొలగింపు వంటి అంశాలపై ఎన్నికల సంఘం మౌనంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ విమర్శించారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ సరైన సమాధానాలు చెప్పాల్సింది పోయి.. ఎదురుదాడికి దిగారని గొగొయ్ ఆరోపించారు. ఎన్నికల సంఘం పక్షపాత అధికారుల చేతుల్లో ఉందని, ప్రతిపక్షాలు చేసిన ఏ ఆరోపణలనూ దర్యాప్తు చేయడం లేదన్నారు. సీఈసీపై అభిశంసన వ్యవహారంలో సరైన సమ-యంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చెపా-్పరు. 2022లో ఉత్తర్‌ప్రదేశ్‌లో 18 వేల ఓట్ల తొలగింపుపై మా పార్టీ నేతలు ఈసీకి అఫిడవిట్ సమర్పించినప్పటికీ.. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వాస్తవాలు లేకుండానే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, ఎటు-వంటి అఫిడవిట్లు- ఇవ్వలేదంటూ ఈసీ చేసిన వాదనలు తప్పని రామ్‌గోపాల్ యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ) అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నకిలీ ఓటరు కార్డుల సమస్యను లేవనెత్తారు. కానీ.. దీన్ని ఈసీ ఇంతవరకూ పరిష్కరించలేదు. మోసపూరిత ఓటర్ల జాబితాల విషయంలో గత ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని మహువా మొయిత్రా (తృణమూల్ కాంగ్రెస్) తెలిపారు. రాజ్యాంగమనేదీ హక్కుల రక్షణ కోసం. రాజ్యాంగ నైతికత ధిక్కరణకు కవచంగా దీన్ని వాడుకోకూడదని మనోజ్ ఝా (ఆర్జేడీ) అన్నారు.

బిహార్‌లో హడావుడిగా ఓటర్ల జాబితా సవరణపై పార్లమెంటులో చర్చకు అధికార పార్టీ ఎందుకు అనుమతించడం లేదని, ఈ సమస్యల పరిష్కారానికి అన్ని చట్టపరమైన మార్గాలను ఆశ్రయిస్తామని తిరుచ్చి శివ (డీఎంకే) అన్నారు. సీఈసీ ప్రవర్తన విచిత్రంగా ఉంది. భాజపా ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు- అనిపించిందని అరవింద్ సావంత్ (శివసేన యూబీటీ-) అన్నారు. ప్రతిపక్ష పార్టీలపై సీఈసీ యుద్ధం ప్రకటించినట్లు- కనిపిస్తోంది. ఎన్నికల సంఘం ప్రభుత్వానికి బీ-టీమ్‌గా మారింది. పక్షపాత ధో-రణితో, అన్యాయంగా వ్యవహరిస్తోంది. జాన్ బ్రిటాస్ (సీపీఎం) అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఆధారాలుంటే.. వారం రోజుల్లో అఫిడవిట్ సమర్పించాలని, లేని పక్షంలో వాటిని నిరాధారంగా పరిగణిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సీఈసీ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీన్ని హస్తం పార్టీ ఖండించింది. తొలుత ఎన్నికల సంఘం తన ఓటర్ల జాబితా సరిగ్గా ఉందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ భాజపా ప్రతినిధిలా మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

# ఇదో చెత్త సర్కార్

ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర సా-్థయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ



ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి (వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం.. గొప్ప వీరుడు సర్దార్ పాపన్న గౌడ్





పాపన్నపేట. అగస్ట్. 18 (పద్మక్రాంతి)

బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహా-వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని పాపన్నపేట మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి నార్సింగ్ గ్రామంలో పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రం పాపన్నపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న మొగలులు, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. పాపన్న సాహస వీరుడు మాత్రమే కాదని, ఎంతోమంది పేదలకు ఆశ్రయం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, నాయకులు దున్న సాయి ప్రశాంత్ గౌడ్, ప్రసాద్, మహేష్, యూసఫ్పేట సాయి, సత్యాగౌడ్, బాలాగౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "సర్వాయి పాపన్న గౌడ్"స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం సాధించాలి





- బోడుప్పల్లో ఘనంగా "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"జయంతి ఉత్సవాలు
- ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కొత్త కిషోర్ గౌడ్,ఉపేందర్ గౌడ్

మేడిపల్లి,ఆగస్టు 18,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొరిగాడి ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రామక్రిష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి బత్తుల రవీందర్ గౌడ్,మహేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు బుక్కా సుమన్,చీరాల నరసింహ,వివిధ పార్టీల నాయకులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త చక్రపాణి గౌడ్,బందారపు శ్రీధర్ గౌడ్,సోమన్న గౌడ్,అరవింద్ గౌడ్,నత్తి మైసయ్య,దానగళ్ళ యాదగిరి,విశ్వం గుప్తా,మేకల శ్రీనివాస్ గౌడ్,శ్రీహరి, బోడుప్పల్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపన

పద్మక్రాంతి, ఆగస్టు 18(యాచారం):



మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయతీ పరిధిలో మార్కెట్లో బేడ బుడిగ జంగాల కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ,పోతురాజు మూల విగ్రహ స్థిర యంత్ర ప్రతిష్టాపన పూజా కార్యక్రమం హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్,ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సపావట్ కిషన్, మాజీ వార్డు సభ్యులు దేరంగుల కృష్ణ, కడమంచి యాదమ్మ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి మురళి, బేడ బుడిగ జంగాల అధ్యక్షులు కడమంచి రాజు, ఉపాధ్యక్షుడు ఆనరాశి రాజు, ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఆన రాశి మురళి,కోశాధికారి కడమంచి శివ, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో కన్నుల పండుగగా బంజారా "తీజ్"ఉత్సవాలు



- విశేషంగా ఆకట్టుకున్న బంజర మహిళల నృత్యాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్,అజయ్ యాదవ్, భూక్య సుమన్



మేడిపల్లి,ఆగస్టు 18,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో చెంగిచెర్ల గోర్ బంజారా కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి 9వ రోజు ఘనంగా "తీజ్ "పండుగ ముగింపు ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఐపీఎస్ రామ్ రెడ్డి నాయక్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్,మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్,డిఎస్ నాయక్, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్,కొత్త రవి గౌడ్,కొత్త ప్రభాకర్ గౌడ్,కొత్త సుశాంత్ గౌడ్,కుర్రి శివశంకర్,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.సాంప్రదాయ దుస్తుల్లో బంజారా మహిళలు,యువతులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## కుర్మిద్ద సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా మడ్డి సురేష్

- జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య ఆధ్వర్యంలో ఎన్నిక

పద్మక్రాంతి, ఆగస్టు 18(యాచారం):



మండల పరిధిలోని కుర్మిద్ద లో సిపిఎం గ్రామ శాఖ సమావేశం సోమవారం నిర్వహించారు.సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పి.పౌలు గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాల వల్ల కార్యదర్శి నీ తొలగించారు.యువ నాయకుడు మడ్డి సురేష్ ని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.

అనంతరం మడ్డి సురేష్ మాట్లాడుతూ.. సిపిఎం ప్రజా లను నిరంతరం చైతన్యం చేస్తూ, ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడు నై గతంలో సిపిఎం లో చేరాను.అనతి కాలంలో పార్టీ కార్యదర్శిని చేసినందుకు నాయకులకు పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ నామీద నమ్మకంతో పెట్టిన భాధ్యతను నమ్మకం తో విశ్వాసంతో పనిచేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీ ప్రకారం పెన్షన్లు పెంచాల్సిందే - అందె రాంబాబు





పద్మక్రాంతి, ఆగస్టు 18(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు పెన్షన్లు పెంచు తానని చెప్పి ,20 నెలలు గడు-స్తున్న నేటికీ అమలు కాకపోవడంతో సోమవారం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నియోజకవర్గ సదస్సును యాచారం మండల కేంద్రంలో డి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు పాల్గొని మాట్లాడుతూ..పెన్షన్లు పెంపే లక్ష్యంగా సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో లక్షలాదిమంది పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన కు ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొత్త పెన్షన్లు మంజూరు, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు, వికలాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, నరేందర్ మాదిగ,ఎలీషా మాదిగ, ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాములు, మహమ్మద్ సలీం ,మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షురాలు రేణుక,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ కృష్ణ, బండిమీద కృష్ణ,అంజయ్య, బోడ అబ్బయ్య, కంబాలపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"జయంతి

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంపల్లి యాదగిరి గౌడ్

మేడిపల్లి,ఆగస్టు 18,పద్మక్రాంతి:




బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో నాదం గౌడ్,ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ కార్యాలయంలో,శివ గౌడ్ ఆధ్వర్యంలో మేడిపల్లి బొడ్రాయి వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ వెస్ట్ బీజేపీ అధ్యక్షులు రాంపల్లి యాదగిరి గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులంతా ఏకమై సమిష్టిగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలని, యాదగిరి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వేముల నాదం గౌడ్, కె.వి గౌడ్,బాలకృష్ణ గౌడ్,పూజారి నరసింహ గౌడ్, సోమేశ్ గౌడ్,గణేష్,సురేందర్ రెడ్డి, శారద గౌడ్,ఎన్ ఎన్ కే దుర్గ,విజయ, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ...
- దుండుగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కు వినతి...

పద్మక్రాంతి, ఆగస్టు 18, (కల్వకుర్తి ప్రతినిధి ):

జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజరైన బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజర-య్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై. అక్కడినుండి బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు




ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణన,వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అపా-ఎయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆందోళనకు మద్దతు

మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. వివిధ పార్టీల నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, రేష్మా నజ్నిన్, బాబీ దేవ్,రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంగళవారం, ఆగస్టు 19, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- మేడిపల్లిలో "సర్వాయి పాపన్న గౌడ్" జయంతి ఉత్సవాలు

**మేడిపల్లి,ఆగస్టు 18,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చౌరస్తాలో మేడిపల్లి గౌడ సంఘం



ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షుడు తూళ్ళ బిక్షపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కుర్రెముల శ్రీరాములు గౌడ్,ముఖ్య సలహాదారులు బుర్ర వెంకన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్,పలుసం శంకర్ గౌడ్, బాలకృష్ణ గౌడ్,భాస్కర్ గౌడ్ రమేష్ గౌడ్,రామచంద్రయ్య గౌడ్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.

# చిలుక నగర్లో "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" జయంతి ఉత్సవాలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం,స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్
- ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన నేర్ధం భాస్కర్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్

**ఉప్పల్,ఆగస్టు 18,పద్మక్రాంతి:**



బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలలో భాగంగా నెర్ధం భాస్కర్ గౌడ్,గజ్జెల సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్కురి నవీన్ గౌడ్ నేతృత్వం చిలకనగర్ డివిజన్ లోని ఆదర్శ్ నగర్ గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి



ప్రీతం,స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,ప్రముఖ గాయకుడు భిక్షు నాయక్,కొయ్యడ ప్రసాద్ గౌడ్, బజారు జగన్ గౌడ్,గోపు సదానంద్,తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ సంపత్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్,ఆనంద్ నగర్ కాలనీ అధ్యక్షులు అయిలి మధు గౌడ్,మాల సంఘం అధ్యక్షులు శేఖర్ మాస, మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి,ఎలుకట్టే ఆనంద్ గౌడ్,ఎడ్ల పరమేష్,గంధ మల్ల జహంగీర్, బూడిద జహంగీర్ గౌడ్,పొన్నె బోయిన సుధాకర్,ఎక్కల దేవి నర్సింలు, సదానంద్ చారి,పరమేష్ వేముల, చిలుకూరి శ్రీకాంత్,ప్రశాంత్ గౌడ్, మల్లెం నరేష్ గౌడ్,పాతూరి శ్రీనివాస్ గౌడ్,కోలా సతీష్ గౌడ్,వంగ రాజు గౌడ్,కొక్కొండ జగన్,రామానుజం, కట్ట వీరారెడ్డి,నాగు సత్యనారాయణ, కొండల్ యాదవ్,నాగరాజు గౌడ్,రాజ్ కుమార్,బాల్ నరసింహ,చిలకనగర్ గౌడ సంఘము నాయకులు,అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**పద్మక్రాంతి, ఆగస్టు 18(యాచారం):**

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంతన్ గౌరెల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికొన్నత పాఠశాల తరగతి గదులు, వంటగది శిథిలవస్థకు చేరుకున్న సందర్భంగా వెంటనే నూతన పాఠశాల బిల్డింగు,వంటగది నిర్మించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణ చందర్ రావు కి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ కె .తావు నాయక్ మాట్లాడుతూ.. పాఠశాల బిల్డింగ్ నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు అవుతున్న కొత్త బిల్డింగు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తల్లితండ్రులు తరగతి గదులనుచూసి పాఠశాలకు పంపాలటే భయపడుతున్నారు.వర్షా కాలంలో పాఠశాల గదులు ఎప్పుడు కూలిపోతాయని విద్యార్థులు పాఠశాలలో భయంతో చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల లోఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుపేద పిల్లలు ఉన్నారని అన్నారు.తక్షణమే నిధులు మంజూరు చేసి బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు ఎస్. చందు నాయక్ ,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు ఎస్.భాస్కర్ నాయక్, డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్ నాయక్, డివైఎఫ్ఐ కార్యదర్శి బట్టు జంగయ్య ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు రవి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్



**పద్మక్రాంతి, ఆగస్టు 18, (కల్వకుర్తి ప్రతినిధి) :**

అచ్చంపేటనియోజకవర్గంలోని చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి.కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి.జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు నిరాశకు గురి కావొద్దు అన్నారు అని భరోసా కల్పించారు.పది సంవత్సరాలు అధికారం అనుభవించి పార్టీ మారిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. స్థానిక ఎన్నికలో గ్రామాలలో కార్యకర్తలు సమిష్టి గా పని చేసి బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించుకోవాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు.మాజీ సర్పంచ్ యాతం శ్రీను.కల్వకుర్తి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్.
వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్.కమలాకర్ రావు.సలీం.గజ్జ యాదయ్య, జంగయ్య.రమేష్.జగపతి, తిరుపతయ్య.శ్రీరాములు.చండీశ్వర్ గౌడు. బిక్షపతి.రియాజు.శేఖర్. రామస్వామి.రామకృష్ణ. ప్రశాంత్.తదితరులు ఉన్నారు.

# గొంతులో గుడ్డు ఇరుక్కుని వ్యక్తి మృతి..



**పద్మక్రాంతి, ఆగస్టు 18, ( కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలో గొంతులో గుడ్డు ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది.ముకురాల చెందిన వింజమూరి ఈశ్వరయ్య (55)రాత్రి భోజనం చేస్తుండగా గుడ్డు గొంతులో ఇరుక్కోవడంతో అపస్మారక స్థితిలో ఉన్న ఈశ్వరయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు, అప్పటికే ఊపిరాడక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజల ప్రముత్తంగా ఉండాలి.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 18,(పద్మక్రాంతి ప్రతినిధి):**

నిరంతర వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.
వర్షాల కారణంగా ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.
భారీ వర్షాల దృష్ట్యా వాటర్ ఫాల్స్ వంటి ప్రదేశాలకు వెళ్లరాదని తెలిపారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయవద్దు, ఏ ఆపద వచ్చిన వెంటనే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 కు సమాచారం అందించాలని తెలిపారు.
నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వల్ల ఏ ప్రమాదం సంభవించిన వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చేశామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.
వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై గాని, ఇతర ప్రదేశాలలో గాని సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాలపై తక్షణ స్పందన కలిగే విధంగా పోలీస్ అధికారులను సిద్ధం చేశామని తెలిపారు.
వాగులు మరియు చెరువులను అనుకోని ఉండే ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు వాగులు, వంకల వైపు వెళ్లరాదని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు గస్తీ పోలీసులను అప్రమత్తంగా ఉండేలా ఆదేశించామని ఎస్పీ తెలిపారు.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670551 కు సమాచారం అందించాలని తెలిపారు. పోలీస్ శాఖ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతుంది అని తెలిపారు.
నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు.వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంది అని, ఇనుప వైర్లపై బట్టలు ఆరబెట్టరాదు అని,
ఇంటి పైకప్పు ఇనుప రేకులను తాకరాదు అని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టి గోడల ఇండ్లలో ఉండరాదు అని, రైతులు బావులు, బోర్ల వద్ద స్టార్టర్ బాక్స్లు, ఫ్యూజ్ బాక్స్లను తాకరాదు అని, వరద నీటితో చెరువులు నిండిపోవడం వల్ల చెరువు కట్టలు తెగిపోవచ్చు అని,
చిన్నపిల్లలు, ఈత రాని వారు చెరువుల్లో ఈతకు లేదా చేపల వేటకు వెళ్ళరాదు అని,
వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి అని, వర్షం వల్ల రహదారులు దెబ్బతిన్న గుంతలు ప్రమాదకరంగా మారవచ్చు అని,డ్రైనేజి మ్యాన్హెూల్స్ తెరిచి ఉండే అవకాశం ఉంది అని,వర్షాల కారణంగా కల్వర్టులు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తే వాహనాలతో దాటరాదు అని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు అని, వాటర్ ఫాల్స్ సందర్శనలు చేయవద్దు అని ప్రజలకు సూచనలు అందించారు.

# మాజీ ఎమ్మెల్యే కరెంటు కిష్టన్న ఘన నివాళులు...




**పద్మక్రాంతి, ఆగస్టు18, (కల్వకుర్తి ప్రతినిధి ):**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ మరియు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ శాసనసభ్యులు కిష్టారెడ్డి 5 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని పూలమాలతో ఘనమైన నివాళు లర్పించారు.అనంతరం మహబూబ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సేవలను మరువలేమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం, సత్యం, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్.మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహిద్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మధు.మనోహర్ రెడ్డి.మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్. భోజిరెడ్డి. మాజీ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి.సైదులు గౌడ్.కమ్యూనిస్టు నాయకులు మల్లయ్య పరశురాములు. మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు.

# ఓం శక్తినగర్ కాలనీ అధ్యక్షుడిగా యంపల్ల రవీందర్ రెడ్డి ఎన్నిక





- కాలనీ అధ్యక్షుడిగా

**పద్మక్రాంతి, ఆగస్టు 18(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఏం శక్తి నగర్ కాలనీ బీరప్ప టెంపుల్ సమీపంలో నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. కాలనీ మాజీ అధ్యక్షులు కొర్ర భాస్కర్ నాయక్, గోదల శ్రీనివాస్ రెడ్డి ల సమక్షంలోఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల ఆనంద్ కుమార్ హాజరై కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా యంపల్ల రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా చీమర్ల సురేష్,దుగ్గి మల్లికార్జున్,జనరల్ సెక్రెటరీగా కొప్పుల కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నక్క వెంకటగిరి యాదవ్,ట్రెజరర్ గా, వర్యావత్ రాజు నాయక్, ప్రచార కార్యదర్శిగా యంపల్ల శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జైపాల్ నాయక్ ,దేవేందర్ గౌడ్ ,శంకరా నాయక్, శ్రీశైలం యాదవ్, రాజిరెడ్డి, నగేశ్, నర్సింహ్మ రెడ్డి, రమేశ్, సురేందర్ రెడ్డి, ధన్వాల్రెడ్డి, శేఖర్, శివ, ఆనంద్, వెంకటేశ్ లను నియమించారు.
అనంతరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ వాసుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని, నిత్యం కాలనీ ప్రజలతో మమేకమై కాలనీ అభివృద్ధికి తోడ్పడుతామని చెప్పారు.కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## ఘనంగా బహుజన రాజస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్. 375 వ జయంతి వేడుకలు....




**పద్మక్రాంతి, ఆగస్టు 18, (కల్వకుర్తి ప్రతినిధి ):**

వంగూరు మండల కేంద్రంలో బహుజన రాజస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్.జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ నాయకులు పెద్ద బాలస్వామి. మాట్లాడుతూ. 14వ శశాబ్దపు ఐరోపా చరిత్ర కాలంలో పాలకులు పీడకులను ఎదిరించి పీడితులను కాపాడడానికి కారణజన్ముడిగా వరించిన జానపద సాహిత్యంలో సుప్రసిద్ధ ప్రధాన పాత్రలో ఉన్న రబిన్ హుడ్ పోరాటద్వారాత్వానికి ఒక నమూనాగా. చరిత్ర నిర్మాణంలో తనదైన చెరగని పాత్రను నిర్వహించిన ఒక మహాయోధుడు తెలంగాణ గడ్డపై జన్మించాడు అతడే సర్దార్ సర్వాయి పాపన్న పీడత ప్రజలకు రక్షకుడిగా నిలిచి దళిత బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం సాధించుకోవచ్చని మొట్టమొదటిసారిగా నిరూపించాడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఖాదరయ్య గౌడ్. బాలస్వామి గౌడ్. అక్కి అశోక్ గౌడ్. పల్లకృష్ణ గౌడ్. బాదముని శేఖర్ గౌడ్. సురేష్ గౌడ్. నరేష్ గౌడ్. చలమల్ల వెంకటయ్య గౌడ్. ఎలుకటి సత్య గౌడ్. కర్నాటి మల్లేష్ గౌడ్. చలమల్ల గిల్వయ్య గౌడ్. కర్నాటి సురేష్ గౌడ్ మహేష్ గౌడ్ జగన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పాపన్నపేటలో పద్మశాలి సంఘంఘనంగా గోపాల కాల్వలు





**పాపన్నపేట, ఆగస్టు18 (పద్మక్రాంతి)**

శ్రావణమాసం చివరి సోమవారం పాపన్నపేట ఈశ్వరాలయంలో పద్మశాలి సంఘం సభ్యులు లింగాభిషేకం,కుంకుమార్చన ఆంజనేయ స్వామికి చంద్రం,పత్రాభిషేకం,నవగ్రహ దేవతా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి కులస్థులు అధిక పాల్గొని,భక్తి శ్రద్ధ లతో గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా భక్తి భజన పాటలతో గోపాల కాల్వలు తీస్తూ ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కులస్థుల ఆధ్వర్యంలో గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పద్మశాలి కులస్థులు తూర్పు నాగేశ్వర్,కొడుపాక శివశంకర్,పడిగే కృష్ణ,కల్లేటి సంగమేశ్వర్,తూర్పు రాజరాం,తూర్పురాజు,కొడుపాక దుర్గేష్,రాజారాం చంద్రం,అచ్చుకట్ల మహేష్,వళ్ళందేశి శివకుమార్,వళ్ళందేశి శ్రీను,బద్దాపురం సంగమేశ్వర్,తూర్పు రాము,కల్లేటి వెంకటేషం,జుకంటి సంగయ్య,బీకొండ సాయి కిరణ్,పల్లె రాజు,కొడుపాక రాజేష్,పల్లె సంగ మేశ్వర్,పల్లె లక్ష్మణ్,పల్లె రాములు,దాసరి యాదయ్య,వళ్ళందేశి మల్లేశం, తూర్పురాములు, చామంతుల నాగరాజు,పడిగే శ్రీకాంత్,ఆరిద్రపు గంగారాం, బద్దాపురం రాజు, అచ్చుకట్ల మహేష్, బద్దాపురం రాజు ఊరటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో మైనర్ బాలిక హత్య

**పద్మక్రాంతి, ఆగస్ట్ 18,(కూకట్ పల్లి, ప్రతినిధి)**



అభంశుభం తెలియని 10 ఏళ్ల మైనర్ బాలిక అత్యంత దారుణంగా హత్యకు గురైన ఘటన కూకట్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని సందీప్ నగర్ లో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బ్రతుకుదెరువు నిమిత్తం నగరానికి వలసవచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు ప్రైవేట్ ఎంప్లాయిస్ గా పనిచేస్తూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారు. వీరి పెద్ద కూతురు సహస్రాణి ( 10) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. అయితే సోమవారం ఉదయం 9 గంటలకు వెంకటేష్, రేణుక ఉద్యోగాలకు వెళ్లిపోగా సహస్ర ఇంటి వద్దనే ఉంది. బాలిక తండ్రి పాపకు లంచ్ బాక్స్ పంపాలని ఆఫీసు నుండి మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటికి వచ్చి చూసే సరికి సహస్ర ఇంట్లోని మంచంపై రక్తపు మడుగులో పడి ఉంది. ఆమె ఒంటిపై కత్తిగాట్లు ఉన్నాయి. దీంతో మృతురాలు తండ్రి వెంకటేష్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మైనర్ బాలికను అత్యంత దారుణంగా హత్య చేసింది ఎవరు.? ఎందుకు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక

■ **యువత ఆయన ఆదర్శంగా తీసుకోవాలి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడు**

**పద్మకాంతి, ఆగస్టు 18 (కల్వకుర్తి ప్రతినిధి:**

వెల్దండ మండల కేంద్రంలోనీ బస్టాండు ఆవరణంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కొట్రా,కుప్పగండ్ల,కంటోన్ పల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల వ్యాప్తంగా బహుజనుల విప్లవ వీరుడు యోధుడు గోల్కొండ మహా చక్రవర్తి ,నిరంతరం బహుజనుల హక్కుల కోసం పోరాడిన అమరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ,జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మా ఘన నివాళులు అర్పించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ గౌడ సంఘం నాయకులు య-ువకులు , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అభిమానులు తదితరులు ఉన్నారు.



## ఆసిఫాబాద్ జిల్లా బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 18,(పద్మక్రాంతి ప్రతినిధి):**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆదేశ-ానుసారం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందించినా బిజేపీ జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం.
బిజెపి నూతన జిల్లా ప్రధాన కార్యదర్శులుగా అరిగేలా మల్లికార్జున్, కోవ విజయ్ కుమార్, రాపర్తి ధనుంజయ్. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బిజెపి నూతన కార్యవర్గం సోమవారం కొలువుదీరినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎన్. రామచందర్ రావు ఆదేశ-ానుసారం నూతన జిల్లా కమిటీని ప్రకటించినట్లు అలాగే నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు.
జిల్లా ప్రధాన కార్యదర్శులు గా అరిగెల మల్లికార్జున్, కొవ విజయకుమార్, రాపర్తి ధనుంజయ్, జిల్లా ఉపాధ్యక్షులు గా బండి రాజేందర్ గౌడ్, పేందర్ మారుతి , పరిపల్లి రాణి , అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, బానోత్ వెంకట్ నాయక్, జిల్లా కార్యదర్శులు గా %ా%. సోమేశ్వర్, చేవూరి నవీన్ గౌడ్, కేంద్ర సుబోధ్,తాల్లా ఇందిర, చాప్లె రోజా, సమీర్ గుప్తా, జిల్లా కొశధికారి గా కొలిపాక కిరణ్ కుమార్, కార్యాలయ కార్యదర్శి గా జాడి సూర్యప్రకాష్, సోషల్ మీడియా ఇన్చార్జి గా పాలే సంతోష్, మీడియా కన్వీనర్ గా వి. సత్యనారాయణ, ఐటీ ఇన్చార్జి గా. అమిత్ భిశ్వాస్,లను భారతీయ జనతా పార్టీ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చెసినట్లు తెలిపారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 18,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375,వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక నిర్వాహణలో భాగంగా జయంతి ఉత్సవాల సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా 375 వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కొరకు కట్టుబడి ఉందని,గౌడ కులస్తులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తుందని అన్నారు. కల్లు గీత వృత్తి రక్షణ కోసం అనేక రక్షణ చర్యలు చేపడుతూ సేఫ్టీ కిట్లను పంపిణీ చేస్తూ, అన్ని విధాల ఆదుకుంటుంది అన్నారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో రాబోయే తరాలకు పాపన్న చరిత్రను చాటిచెప్పి భవిష్యత్ తరాలకు పాపన్న పోరాట స్ఫూర్తిని తెలియజేయాలన్నారు. సర్వాయి పాపన్న 1650 లో ఉమ్మడి వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాసాపూర్ లో సర్వమ్మ ధర్మన్న గౌడ్ లకు పుట్టిన పాపన్న చిన్నతనం నుండే అప్పటి మొగలాయి పాలకులకు వ్యతిరేకంగా పన్నుల విధానానికి, రాజ్య హింసకు, కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడి 12 మంది సైన్యంతో మొదలు పెట్టి 12,000 మంది సైన్యాన్ని తయా-రుచేసుకొని మొగల్ పాలకులను మట్టి కరిపించినాడని కొనియాడారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ డేవిడ్, డీపీఓ బిక్షపతి గౌడ్,బీసీ కార్పొరేషన్ ఈడి సజీవన్,ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మెరా శ్యామ్ నాయక్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన్ గౌడ్,బీసీ సంఘం నాయకులు రూప్ నర్ రమేష్,గౌడ సంఘము నాయకులు చిరంజీవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సర్వేశ్వర్ గౌడ్,కిష్టా గౌడ్, అన్నపూర్ణఅరుణ మురళీ గౌడ్, భార్గవ్ గౌడ్,అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా మారిన హిమాయత్ సాగర్ చెరువు

**పద్మక్రాంతి ఆగస్టు 18 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**







ప్రకృతి సోయగాలతో నిండిన హిమా-యత్ సాగర్ అందాలు మరింత ఉట్టిపడుతుండగా, నీటి సమృద్ధితో ప్రజల ముఖాల్లో ఆనందం వెల్లివిరు-స్తుంది. ఇటీవల కురుస్తున్న వర్షాల వలన హిమాయత్ సాగర్ చెరువు నిండుకుండలా మారింది. ఇప్పటికే రెండు గేట్లను తెరిచి నీటిని కిందకు వదులుతున్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో గేటును స్వయంగా తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..... పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ ముద్దం రాము,జ్ఞానేశ్వర్ మాజీ వార్డు సభ్యులు జ్ఞానేశ్వర్, నాగేష్,సురేష్, బాలరాజు,వాసు, సత్తి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**పద్మక్రాంతి, ఆగస్టు 18, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**



వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవం పుర-స్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**- అదనపు కలెక్టర్ మాధురి**



**పద్మక్రాంతి, ఆగస్ట్ 18, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ... పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. ఈ కార్యక్రమంలో , బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క నాగరాజు గౌడ్, జంగా గౌడ్, ప్రభుగౌడ్, రాములు గౌడ్, వీరేశం గౌడ్, రమేశ్ గౌడ్, ప్రభుగౌడ్, నరేశ్ గౌడ, వినయ్ గౌడ్, డాక్టర్ రాజు గౌడ్, మనోహర్ గౌడ్, డాక్టర్ స్వామి గౌడ్, మల్లా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, పవన్ గౌడ్, మల్లికార్జున్ పాటిల్, రాజేశ్వర్ స్వామి, కూన వేణుగోపాల్, నామాల నాగేష్, కోంక రాజేశ్వర్,గోకుల్ క్రిష్ణ, సాయిలు, బిసి సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడుతున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించిన చేవెళ్ల మున్సిపల్ అధికారులు



**పద్మక్రాంతి ఆగస్టు 18 (చేవేళ్ల, ప్రతినిధి):**

చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలో పలు దుకాణాల్లో వ్యాపారులు యదేచ్ఛగా ప్లాస్టిక్ వాడుతుండటంతో వ్యాపారులపై అధికారులు కొరడా ఝుళిపించారు. చేవెళ్ల పురపాలక సంఘం కమిషనర్ ఆదేశాలతో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు చేవెళ్ల పట్టణంలో విస్తృతంగా దుకాణాలను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లను యదేచ్ఛగా ఉపయోగిస్తున్న వ్యాపారులపై 12000 రూపాయల జరిమానా విధించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం ఉన్నందున ఎవరైనా ప్లాస్టిక్ వాడిన వ్యాపారులపై భారీ జరిమానాలు వేయడమే కాకుండా తదుపరి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు వ్యాపారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలు అందరికీ తెలుసునని తప్పనిసరిగా ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని వ్యాపారులను ప్రజలకు మున్సిపల్ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీల్లో వార్డ్ ఆఫీసర్ విజయేంద్ర,మోహన్, బిల్ కలెక్టర్లు ప్రశాంత్, రాఘవేందర్, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పిజేటీఎయు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కౌన్సిలింగ్ ప్రారంభం

పద్మక్రాంతి ఆగస్టు 18 (రాజేంద్రనగర్, ప్రతినిధి):



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజేటీఎయు ) ఆస్ట్రేలియా కు చెందిన వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్స్ కి సంబంధించిన కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైయ్యాయి. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయానికి చెందిన సహజ వనరులు, పర్యావరణ కేంద్రం (సీ-ఎన్ఎఆర్ఈ) ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ఈ కౌన్సిలింగ్ ప్రారంభమైంది. అక్షయ ప్రియ అనే అభ్యర్థికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సీహెచ్. విద్యాసాగర్ మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని అందజేశారు. పిజేటీఎయు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య చాలా దూరదృష్టితో ఆలోచించి ఈ ఏడాది నుంచి ఈ కోర్సుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని రిజిస్ట్రార్ తెలిపారు. విదేశీ విద్యని అందిపుచ్చుకునే ఈ మహత్తర అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిఈసీహెచ్. విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీ రాణి, డీన్ ఆఫ్ పిజీ స్టడీస్ డాక్టర్ కెబీ ఈశ్వరి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ యం. మల్లారెడ్డి, విశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు డాక్టర్ కె. సురేష్, పరీక్షల నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉమెన్స్ గ్రాడ్యుయేషన్ వేడుక

పద్మక్రాంతి, ఆగస్ట్ 18, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):




బివిఆర్ఐటి హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు బాచుపల్లిలోని బివిఆర్ఐటి హైదరాబాద్ క్యాంపస్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా టిజిసిహెచ్ఇ చైర్మన్ వి. బాల కిష్టా రెడ్డి, యస్ విఇయస్ చైర్మన్ కెవి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజ్ గోపాల్, సెక్రటరీ ఆదిత్య కె విస్సమ్, ప్రిన్సిపాల్ సునిత హాజరయ్యారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన అమూల్య ఐటి గ్రూపు లో బి టెక్ పూర్తి చేసి డిగ్రీ పట్టా పొందారు. అనంతరం అమూల్య తనకు పాఠాలు భోధించిన అధ్యాపక బృందానికి, సహకరించిన కళాశాల మేనేజ్మెంట్, తన సహచర మిత్రులకు కృత్ఞతలు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి





- రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్
- రాజేంద్రనగర్ డివిజన్ ఏసిపి టి. శ్రీనివాస్

పద్మక్రాంతి ఆగస్టు 18 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ అన్నారు.రాబోయే గణేష్ చతుర్థి దృష్ట్యా వినాయక చవితి పండుగ నుంచి నిమజ్జనం రోజు వరకు జరిగే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన %ఆ% ఊరేగింపు, నిమజ్జనం సమయంలో చేయవలసినవి మరియు చేయకూడని వాటి గురించి మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ యందు వినాయక మండపాలు నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం మైలార్దేవ్ పల్లి ప్రజా భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ రాజేంద్రనగర్ డివిజన్ ఏసిపి టి. శ్రీనివాస్, మైలార్ దేవ్ పల్లి ఎస్ హెచ్ ఓ నరేందర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ కే శ్రీనివాస్ మాట్లాడుతూ...... త్వరలో జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలన్నీ కాపాడాలని అదేవిధంగా ముందు తరానికి స్ఫూర్తిదాయకంగా చేయాలన్నారు. విగ్రహ ప్రతిష్ట తనకు సంబంధించిన వివాదాస్పద స్థలాలు గుర్తించాలని, పెద్ద విగ్రహాల డేటా సేకరించాలని, విగ్రహాల తయారీ మరియు అమ్మకపు కేంద్రాలను గుర్తించాలని, విగ్రహాల అమ్మకం జరిపే ప్రాంతాల్లో క్రేన్ లను అందుబాటులో ఉంచాలని, అన్ని విగ్రహాలకు జియో టాకింగ్ చేయాలని తెలియజేశారు. మండపాల వద్ద తప్పనిసరిగా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద విగ్రహ ఇన్చార్జి కమిటీల ఫోన్ నెంబర్లు సేకరించాలని, మండపాల వద్ద సరైన లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవాలని మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. అంతకుము రాజేంద్రనగర్ డివిజన్ ఏసిపి టి. శ్రీనివాస్ మాట్లాడుతూ......వినాయక మండపాల వద్ద డీజే సౌండ్స్ వినియోగించరాదని మరియు శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. మన ఆచారాలను మన సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా ఎస్ హెచ్ఓ నరేందర్ మాట్లాడుతూ..... మండపాల నిర్వహకులు ఏదైనా సమస్య ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి జ్యోతి బీమ్ భరత్





పద్మక్రాంతి ఆగస్టు 18 (చేవేళ్ల, ప్రతినిధి):

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి గా కమలాక్షి రాజన్న గాంధీ భవన్ కి వచ్చిన సందర్భంలో ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పామేనా జ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. ఈ సమావేశానికి టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర అన్ని జిల్లాల అధ్యక్షులు హాజరయ్యారు. బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని దాని కోసం అందరు శాయశక్తుల తో కృషి చేయాలని ఈ సమావేశంలో దిశ నిర్దేశం చేశారు.ఆగస్టు 20న రాహుల్ గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పీఆర్టీయూ టీఎస్ మహాధర్నా జయప్రదం చేయండి.

- జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఆగస్టు 18 (పద్మక్రాంతి):

పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే పీఆర్ టీయూ టీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎస్ విద్రోహ దినం మహాదర్నా పోస్టర్ ను కలెక్టరేట్ లో సోమవారం ఆయన పలు ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీపీఎస్ ను రద్దు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి నేటికి అమలు చేయక పోవడం విడ్డూరమన్నారు. సీపీఎస్ పరిధిలో ఉన్న 80 శాతం ఉద్యోగులు నేడు అభద్రతా భావంలో ఉన్నారని, వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలన్నారు. సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగనున్న ధర్నాకు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ ఉద్యోగులు బారీగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం గౌరవాధ్యక్షులు వీరారెడ్డి, అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి,



కో చైర్మన్ జగన్, ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ భగత్, అమరేందర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

- చేవెళ్ల ఎస్ హెచ్ఓ ఎం.భూపాల్ శ్రీధర్



పద్మక్రాంతి ఆగస్టు 18 (చేవేళ్ల, ప్రతినిధి):

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ ఎం.భూపాల్ శ్రీధర్ అన్నారు.

రాబోయే గణేష్ చతుర్థి దృష్ట్యా గణేష్ విగ్రహ ప్రతిష్టాపన %ఆ% ఊరేగింపు సమయంలో చేయవలసినవి మరియు చేయకూడని వాటి గురించి అవగాహన కార్యక్రమం సోమ వారం కేజిఆర్ గార్డెన్ లో జరిగింది. చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ హెచ్ ఓ భూపాల్ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... త్వరలో జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలన్నీ కాపాడాలని అదేవిధంగా ముందు తరానికి స్ఫూర్తిదాయకంగా చేయాలన్నారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవాలని మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు.డీజే సౌండ్స్ వినియోగించరాదని మరియు శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. మన ఆచారాలను మన సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు సూచించారు. గణేష్ మండపాల వద్దకు మద్యం సేవించి రావడం, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా నిర్వాహకులు తగు జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు,పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# శంకరపల్లి ప్రధాన చౌరస్తా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



పద్మక్రాంతి ఆగస్టు 18 (చేవేళ్ల, ప్రతినిధి):

శంకరపల్లి ప్రధాన చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా బీజేపీ శంకరపల్లి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికారానికై పోరాటం చేసిన పరాక్రమవంతుడు. కులవ్యవస్థ, భూస్వామ్య దోపిడిపై గర్జించిన వీరుడు. మొఘల్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలతో మొఘలులను గజగజవణికించిన యోధుడు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన కృషీవలుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అనంతరం బీజేపీ నాయకులు, సేవ ఫౌండేషన్ వ్యస్థాపక అధ్యక్షులు నరేష్ కుమార్ మాట్లాడుతూ.... శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మొట్టమొదటి బహుజన వీరుడు.. నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడు,వర్గ-జాత్యుల వైవిధ్యాలు అధిగమించి బహుజన సంక్షేమానికి నిజమైన పురోగతిని సంకేతం చేసిన ధీరుడు అని అన్నారు. నరేశ్ కుమార్ అన్న కుమారుడు శ్రీనిశాంత్ రచించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జీవిత చరిత్ర పుస్తకాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మధు మోహన్ రెడ్డి గుండ్ర, శంకరపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిసోల్ల వెంకటేశ్, మాజీ అధ్యక్షులు బీర్ల సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, చేకూర్త కృష్ణ రెడ్డి, నరేగూడెం నరసింహ రెడ్డి, ఏనుగు నరసింహ రెడ్డి, అనిశెట్టి సురేష్ మరియు సేవ ఫౌండేషన్ సభ్యులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆలేరు పోలీసులు.

ఆలేరు, ఆగస్టు 18, (పద్మక్రాంతి ప్రతినిధి):




ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం వద్ద ఇక్కుర్తికి చెందిన వంగాల మధుసూదన్ రెడ్డి ద్విచక్ర వాహనంపై నుంచి అదుపుతప్పి కిందపడి పోయారు. అటుగా వెళ్తాన్న ఆలేరు పోలీసులు తక్షణమే అతనికి ప్రథమ చికిత్స చేసి 108ని పిలిచి ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. దీనికి బాధితుడు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ సైదులు, ప్రసాద్, నవీన్, అశోక్, నరేష్, బహదూర్ పేట గ్రామ ప్రజలు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.

- రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు.

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 18,(పద్మక్రాంతి ప్రతినిధి):

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. సోమవారం రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయంలో పోలీసు కమిషనర్ సుధీర్ బాబు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి జిల్లాలకు సంబంధించి గణేష్ ఉత్సవాల నిర్వాహణపై అదనపు కలెక్టర్లు, డిసిపిలు, మున్సిపల్ కమిషనర్లు,విద్యుత్, వాటర్ వర్క్స్, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ.. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 27వ తేది నుంచి సెప్టెంబర్ 6వ తేది వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.నిమజ్జనం చేసే సమయంలో చెరువుల వద్ద లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శానిటేషన్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడటం జరుగుతుందని తెలిపారు.పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుండి పాల్గొన్న ఇంచార్జి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో





భువనగిరి అదనపు కలెక్టర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, పోలీసు అధికారులు, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




# కొదమసింహంలో ఆ ఏమోషన్ లేదు

## ఆనాటి చిరు చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం



ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవు తుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.



# ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

## ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం

బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు- నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది.

ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెదవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు-నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.




# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి

టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

# రాజమౌళి చేతుల మీదుగా రావు బహద్దూర్ టీజర్



టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. 'రావు బహదూర్' అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.'అనుమానం పెనుభూతం' అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ

కొలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ-వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ప్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాథం అండ్ సన్స్' అనే -టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు- ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ -టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమా -టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటించబోతున్నారట.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.